


TGTEL/25/A31

# నేటి దిక్సూచి

తెలుగు దిన పత్రిక




ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :148 ఎడిటర్ పి. అలివేలు పేజీలు : 04, వెల. 2రూ/ గురువారం- 25 - జూన్- 2026

## పొరపాటున పాకిస్థాన్ లోకి ప్రవేశించిన భారత విమానం..




- భారత్- పాకిస్థాన్ మధ్య పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పరిస్థితులు మరింత దిగజారాయి.
- ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ట్రావెల్ బ్యాన్ అయింది. అలాగే ఇరు దేశాల గగనతలాలను కూడా మూసివేశారు.

## జులై 5 నుంచి 9 వరకు ఖమేనీ అంత్యక్రియలు..
## హాజరు కావాలంటూ ప్రధాని మోదీకి ఇరాన్ ఆహ్వానం

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుని, అంతర్జాతీయ రాజకీయాలు అత్యంత వేగంగా మారుతున్న తరుణంలో ఒక అనూహ్య పరిణామం చోటు చేసుకుంది.



ఢిల్లీ : అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన భీకర వైమానిక దాడుల్లో మరణించిన ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలను జులై 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఇరాన్ అధికారికంగా నిర్వహించబోతోంది. అయితే ఈ అంత్యక్రియలకు హాజరు కావాలంటూ భారత ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్వయంగా ప్రధాని మోదీని ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా కోరినట్లు విశ్వసనీయ దౌత్య వర్గాలు బుధవారం వెల్లడించాయి. ఇరాన్‌లో తీవ్ర సంక్షోభం నెలకొన్న ఈ క్లిష్ట సమయంలో భారత్‌ను ఆహ్వానించడం అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ పర్యటనపై భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) ఇప్పటివరకు స్పందించలేదు.

### జూలై 5 నుంచి 9 వరకు అంతిమ సంస్కారాలు..

సుమారు 86 ఏళ్ల వయసున్న అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలను వచ్చే నెలలో అత్యంత భారీ ఎత్తున నిర్వహించేందుకు ఇరాన్ యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. జూలై 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ వేడుకలు ఐదు రోజుల పాటు జరగనున్నాయి. ప్రారంభంలో ఇరాన్‌లోని అత్యంత పవిత్ర నగరాలుగా మిగతా..2లో

## విద్యార్థులను ఉగ్రవాదులంటారా?
# వెంటనే రాజీనామా చేయాల్సిందే'

- నీట్ పేపర్ లీక్ నిరసనలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి వ్యాఖ్యలపై రాజకీయ దుమారం
- లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరోపణ
- విద్యార్థుల గొంతును అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని కేంద్రంపై విమర్శలు



ఢిల్లీ : నీట్ పేపర్ లీక్ కు సంబంధించి విద్యార్థులు చేపట్టిన నిరసనలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్రచర్చకు దారితీశాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై, విద్యాశాఖ మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిన ప్రభుత్వం ఇప్పుడు ప్రశ్నించే వారిని ఉగ్రవాదులుగా ముద్ర వేస్తోందని ఆరోపించారు. మిగతా..2లో

## తెలంగాణలో జనసేన జోరు... భారీ చేరికల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిన పవన్ కల్యాణ్




- తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టిన పవన్ కల్యాణ్
- తెలంగాణ జాయినింగ్స్ కమిటీ ఏర్పాటు
- క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలక భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ ఇప్పుడు పొరుగు రాష్ట్రమైన తెలంగాణపై తన ఫోకస్ పెంచింది. తెలంగాణలో పార్టీ ఉనికిని చాటడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కేడర్‌ను బలోపేతం చేసేందుకు జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాచరణ మొదలుపెట్టారు. రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, ఇతర పార్టీల నుండి వచ్చే వలసలను సమన్వయం చేయడానికి ఏడుగురు సభ్యులతో కూడిన 'తెలంగాణ జాయినింగ్స్ కమిటీ'ని అధికారికంగా నియమించారు. పార్టీ భావజాలానికి ఆకర్షితులవుతున్న

## ఎస్ఐఆర్'పై సీఎం రేవంత్ ఫోకస్..
# నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్!

- ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ హెచ్చరిక
- నిర్లక్ష్యం చేస్తే ఇన్‌చార్జిల మార్పు తప్పదని స్పష్టం
- పది రోజుల పాటు నేతల పనితీరుపై నిఘా
- గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచన
- పేదల ఓటు హక్కులను కాపాడాలని పిలుపు



హైదరాబాద్ : ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలక అంశంగా పరిగణిస్తోంది. ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించే నేతలపై కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైతే నియోజకవర్గ ఇన్‌చార్జిలను మార్చేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. బుధవారం పార్టీ నేతలతో నిర్వహించిన జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఐఆర్‌పై విస్తృతంగా చర్చించారు. ఓటరు జాబితాల నుంచి నిజమైన ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందన్న మిగతా..2లో

## ఆ నలుగురివి మాయమాటలు..
# ప్రజలు నమ్మొద్దు



- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.
- ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.

ఖమ్మం, జూన్ 24: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. (బుధవారం) వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. మిగతా..2లో

## పోలవరం ప్రాంతంలో పెద్దపులి సంచారం.. 11 గ్రామాలకు హై అలర్ట్



- పాపికొండలు నేషనల్ పార్క్ పరిధిలో సంచరిస్తున్న పెద్దపులి
- పర్యాటక బోట్లు, మత్స్యకారుల చేపల వేటను రద్దు చేసిన అధికారులు
- అడవిలోకి ఎవరూ ఒంటరిగా వెళ్లొద్దని హెచ్చరిక

అమరావతి : ఏలూరు జిల్లా పోలవరం మండలం, పాపికొండలు నేషనల్ పార్క్ పరిధిలో ఒక పెద్దపులి సంచరిస్తుండటం స్థానిక ఏజెన్సీ గ్రామాల్లో తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఈ క్రమంలో, తాజాగా ఉప్పారేల్లి పరిసర ప్రాంతాల్లో పులి కదలికలు స్పష్టంగా కనిపించడంతో అటవీశాఖ అప్రమత్తమైంది. పాపికొండల విహారయాత్రకు వెళ్లే పర్యాటకుల సేఫ్టీని దృష్టిలో ఉంచుకుని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. గోదావరి నదిలో పర్యాటక బోట్ల రాకపోకలను, అలాగే స్థానిక మత్స్యకారుల మిగతా..2లో

## తుంగభద్ర జలాల్లో రాష్ట్ర హక్కులు తాకట్టు



- ఈ కుట్రలను తక్షణమే ఆపాలి- రాష్ట్ర జల హక్కులను బేరసారాల అంశంగా మార్చారు
- సీఎంకు బీఆర్ఎస్ నేత హరీష్ రావు లేఖ

హైదరాబాద్, ప్రజాతంత్ర, జూన్ 24 : రాష్ట్ర జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తోందని అసెంబ్లీలో బీఆరఎస్ ఉప నాయకుడు టి.హరీష్‌రావు ఆరోపించారు. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఏపీకి పూర్తి సహకారం అందిస్తున్న మీరు ఇప్పుడు తుంగభద్రపై మిగతా..2లో

## నేషనల్ రేర్ డిసీజెస్ పాలసీ' అమలుకు పటిష్ఠ చర్యలు




- ఏపీలో 'నేషనల్ రేర్ డిసీజెస్ పాలసీ' సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.
- ఆర్థిక స్థోమత లేకపోయినా, వ్యాధి అరుదైనదైనా ప్రతి రోగికీ వైద్యం అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.

విజయవాడ, జూన్ 24: ఏపీలో 'నేషనల్ రేర్ డిసీజెస్ పాలసీ' సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారం శుద్ధి
# ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- ఒకప్పుడు కేజీఎఫ్ గురించి దేశవ్యాప్తంగా చర్చ - ఇప్పుడు జొన్నగిరి
- రాయలసీమను రత్నాలసీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభం
- ఇక్కడ ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి అవుతుందన్న సీఎం




అమరావతి : రాయలసీమను రత్నాలసీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమైందని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కేజీఎఫ్ గురించి దేశవ్యాప్తంగా చర్చ జరిగేది. ఇప్పుడు దేశవ్యాప్తంగా జొన్నగిరి గురించి చర్చ జరుగుతుందన్నారు. చమురు తర్వాత దిగుమతికి అధికంగా విదేశీ మారక ద్రవ్యం వాడేది బంగారానికే అన్నారు. ఇక్కడ ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ఇప్పటికి 400 కిలోల సామర్థ్యంతో ప్రారంభమైందని, భవిష్యత్తులో వెయ్యి కిలోలకు చేరుతుందన్నారు. ఇప్పటికే 800 ఉద్యోగాలు వచ్చాయి, త్వరలో 1500 మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో 5 వేల మందికి ఈ గోల్డ్ మైన్స్‌లో ఉపాధి దొరుకుతుందని తెలిపారు. స్వర్ణగిరి రాష్ట్రానికి ఆదర్శంగా తయారవుతుందని స్పష్టం చేశారు.

## మీరు బాగా చదివితేనే సీఎం నాకు మంచి
# మార్కులేస్తారు'

### విద్యార్థులతో మంత్రి లోకేశ్ చమత్కారం




- అవనిగడ్డ నియోజకవర్గంలో మంత్రి లోకేశ్ పర్యటన
- జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నూతన తరగతి గదులు ప్రారంభం
- పీ-4 పథకంలో భాగంగా రూ.1.40 కోట్లతో నూతన బిల్డింగ్ నిర్మాణం





# రష్మిక వర్సెస్ శ్రద్ధాకపూర్? ఎవరు గ్రేట్!

భారతీయ సినీ పరిశ్రమలో -మహానటి- చిత్రం సాధించిన అద్భుత విజయం తర్వాత ప్రముఖుల జీవిత కథలను వెండితెరపై ఆవిష్కరించే బయోపిక్‌ల ట్రెండ్ ఊపందుకుంది. సాధారణ చిత్రాలతో పోలిస్తే బయోపిక్‌లలో నటించడం నటీనటులకు పెద్ద సవాలుతో కూడుకున్న విషయం. తాజాగా నేషనల్ క్రష్ రష్మిక మందాన- బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ ఇద్దరూ భారతీయ సంస్కృతి, సంగీత రంగాలలో చెరపలేని ముద్ర వేసిన ఇద్దరు లెజెండరీ మహిళల బయోపిక్‌లతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ రెండు ప్రతిష్టాత్మక చిత్రాలు త్వరలోనే పట్టాలెక్కడానికి సిద్ధమవుతుండటంతో ఇద్దరిలో ఎవరు బెస్ట్ పెర్ఫార్మర్‌గా నిలుస్తారనే ఆసక్తికర చర్చ పరిశ్రమలో మొదలైంది. కర్ణాటక సంగీత సామ్రాజ్ఞి, భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి జీవిత కథ ఆధారంగా తెరకెక్కబోయే చిత్రంలో రష్మిక మందాన కథానాయికగా నటించబోతున్నట్లు తెలుస్తోంది. -జెర్సీ- వంటి ఎమోషనల్ క్లాసిక్ చిత్రాన్ని అందించిన ప్రతిభావంతుడైన దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ ప్రాజెక్టును హ్యాండిల్ చేస్తున్నారు. ఇప్పటి వరకు గ్లామరస్, కమర్షియల్ పాత్రలలో మెప్పించిన రష్మికకు ఇది కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన , సవాలుతో కూడిన పాత్ర అని చెప్పొచ్చు. ఎం.ఎస్. సుబ్బులక్ష్మి హావభావాలను, పవిత్రమైన వ్యక్తిత్వాన్ని వెండితెరపై పండించడం రష్మిక నటనా జీవితానికి పెద్ద పరీక్ష కానుంది. అలాగే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద కళాకారిణి, తమాషా నృత్య సామ్రాజ్ఞి వీతాబాయి నారాయణ్ కావకర్ బయోపిక్‌లో నటిస్తోంది.

ఈ చిత్రానికి -ఈట- అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. జానపద కళల కోసం, తన నృత్యం కోసం జీవితాన్ని ధారపోసిన ఒక అసాధారణ మహిళ కథ ఇది. శ్రద్ధా కపూర్ తన కెరీర్‌లో ఇప్పటికే హసీనా పార్కర్ బయోపిక్‌లో నటించిన అనుభవం ఉన్నప్పటికీ ఒక జానపద నర్తకిగా, భావోద్వేగాలతో కూడిన పాత్ర ఆమెకు సరికొత్త ఇమేజ్‌ను తెచ్చిపెడుతుందని బాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి. డైరెక్టర్ కన్నీళ్లపై డిస్ట్రిబ్యూటర్ ఫైర్ ఇద్దరు నటీమణుల పాత్రలను పరిశీలిస్తే.. రష్మిక పోషిస్తున్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాత్ర అత్యంత శోభాయ మానమైనది, శాస్త్రీయమైనది , ప్రశాంతతతో కూడుకున్నది. కేవలం కళ్ల కదలికలతో, ముఖ కవళికలతో ఆ పాత్రలోని దైవత్వాన్ని పండించాల్సి ఉంటుంది. శ్రద్ధా కపూర్ పోషిస్తున్న వీతాబాయి పాత్ర అత్యంత ఉద్వేగభరితమైనది. జానపద నృత్యం , నటనలో విపరీతమైన ఎనర్జీ అవసరమైన పాత్ర. అంటే ఒకరు క్లాసికల్ రూట్‌లో వెళుతుంటే.. మరొకరు పక్కా మాస్-ఫోక్ ఎమోషనల్ రూట్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.

ఇలా ఒకే సమయంలో ఇద్దరు క్రేజీ స్టార్ హీరోయిన్లు రెండు భిన్నమైన సంస్కృతులకు చెందిన ఐకానిక్ మహిళల బయోపిక్‌లతో తలపడనుండటం భారతీయ సినిమాకు శుభపరిణామం. ఈ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సాధించే వసూళ్ల కోణంలో కాకుండా.. నటీమణులుగా రష్మిక, శ్రద్ధా కపూర్‌ల కెరీర్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ రెండు చిత్రాలలో ఏ నటి తన పాత్రకు వంద శాతం న్యాయం చేసి -మహానటి- సావిత్రి పాత్రలో కీర్తి సురేష్ సాధించిన స్థాయి మెప్పును అందుకుంటుందో చూడాలి.

# రష్యా వీధుల్లో ఇండియన్ స్టార్ క్రేజ్!




భారతీయ చలనచిత్ర రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహానటుడు ,షోమ్యాన్ రాజ్ కపూర్. ముఖ్యంగా రష్యా దేశంలో ఆయనకున్న ప్రజాదరణ, క్రేజ్ అంతా ఇంతా కాదు. దశాబ్దాలు గడిచినా రష్యా ప్రజల హృదయాల్లో ఆయన స్థానం ఏమాత్రం తగ్గలేదని నిరూపించే అద్భుతమైన సంఘటనను బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇటీవల తన బ్లాగ్ ద్వారా మరోసారి గుర్తు చేసారు. రాజ్ కపూర్ మనవడు , అమితాబ్ బచ్చన్ అల్లుడు అయిన ప్రముఖ వ్యాపారవేత్త నిఖిల్ నందాకు రష్యా పర్యటనలో ఎదురైన ఓ హృదయపూర్వక అనుభవాన్ని ఆయన పంచుకున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం నిఖిల్ నందా వ్యాపార పనిమీద రష్యా రాజధాని మాస్కోకు వెళ్లారు. అక్కడ ఒక రోజు రాత్రి ఆయన ప్రయాణిస్తున్న సమయంలో అకస్మాత్తుగా వాతావరణం మారిపోయి తీవ్రమైన మంచు తుఫాను మొదలైంది. రష్యన్ శీతాకాలపు చలి, దానికి తోడు భారీగా కురుస్తున్న మంచు వల్ల రోడ్లన్నీ నిర్జనంగా మారిపోయాయి. ఆ గడ్డకట్టే చలిలో ముందుకు వెళ్లడం కష్టంగా మారిన తరుణంలో నిఖిల్ నందా ఎట్టకేలకు లోకల్ క్యాబ్‌ను పట్టుకోగలిగారు. ఆ క్లిష్ట పరిస్థితిలో క్యాబ్ దొరకడం ఆయనకు పెద్ద ఊరటనిచ్చింది. ప్రయాణం ప్రారంభమైన తర్వాత ఆ రష్యన్ క్యాబ్ డ్రైవర్ నిఖిల్ నందాతో మాటలు కలిపారు. మాటల మధ్యలో నిఖిల్ భారతదేశానికి చెందిన వ్యక్తి అని తెలుసుకున్న ఆ డ్రైవర్ ముఖంలో ఒక్కసారిగా ఆనందం వెల్లివిరిసింది. ఆ డ్రైవర్ తనకు భారతీయ సినిమాలు, ముఖ్యంగా రాజ్ కపూర్ అంటే ఎంత ఇష్టమో ఎంతో ఉత్సాహంగా చెప్పడం ప్రారంభించాడు. ఆ డ్రైవర్ నిఖిల్ నందాకు వివరించాడు. తన తాతగారి గురించి ఒక విదేశీయుడు అంత గొప్పగా చెబుతుంటే నిఖిల్ ఎంతో గర్వంగా భావించారు.సరిగ్గా అదే సమయంలో నిఖిల్ నందా ఆ డ్రైవర్‌కు ఊహించని సర్ప్రైజ్ ఇచ్చారు. తను మరెవరో కాదు. ఆ క్యాబ్ డ్రైవర్ ఎంతో అభిమానించే రాజ్ కపూర్ స్వయానా తన తాతగారే (రాజ్ కపూర్ కుమార్తె రీతూ నందా కుమారుడు నిఖిల్) అని చెప్పారు. ఆ మాట వినగానే ఆ రష్యన్ డ్రైవర్ ఆశ్చర్యంతో నోరెళ్లబెట్టాడు. తన కళ్లముందే ఉన్న వ్యక్తి అంతటి మహానటుడి మనవడు అనే విషయాన్ని నమ్మడానికి అతనికి కొంచెం సమయం పట్టింది. ఆ క్షణం నుండి ఆ డ్రైవర్ నిఖిల్‌ను ఒక ప్రయాణికుడిలా కాకుండా తమ దేశానికి వచ్చిన ఒక ప్రత్యేక అతిథిలా చూడటం ప్రారంభించాడు. గమ్యస్థానం చేరుకున్న తర్వాత నిఖిల్ నందా క్యాబ్ ఛార్జీ కోసం తన పర్సు తీసి డబ్బులు ఇవ్వబోయారు. అయితే ఆ డ్రైవర్ ఆ డబ్బును తీసుకోవడానికి నిరాకరించాడు. మంచు తుఫానులో అంత కష్టపడి డ్రైవ్ చేసినందుకు డబ్బులు తీసుకోవాలని నిఖిల్ ఎంత పట్టుబట్టినా? అతను ఒప్పుకోలేదు. -మీరు నా ఆరాధ్య నటుడు రాజ్ కపూర్ మనవడు. నా అభిమాన నటుడి కుటుంబ సభ్యుడిని నా కారులో కూర్చోబెట్టుకుని ప్రయాణించే భాగ్యం దక్కడం నాకు లభించిన అతిపెద్ద బహుమతి. మీ దగ్గర నేను డబ్బులు తీసుకోలేను- అని ఆ డ్రైవర్ ఎంతో భావోద్వేగంతో సమాధానమిచ్చాడు. ఈ ఉదంతాన్ని అమితాబ్ బచ్చన్ తన బ్లాగ్‌లో రాస్తూ కళలకు, కళాకారులకు దేశ సరిహద్దులు ఉండవని చెప్పడానికి ఇదే నిదర్శనమని కొనియాడారు. రాజ్ కపూర్ వంటి గొప్ప నటులు విదేశాలలో సృష్టించిన సాంస్కృతిక బంధం తరాలు మారినా ఎంత బలంగా ఉందో? ఈ ఘటన నిరూ పిస్తోందన్నారు. ఒక రష్యన్ డ్రైవర్ చూపించిన ఆ నిస్వా ర్థమైన ప్రేమ, గౌరవం నిఖిల్ నందా జీవితంలో మరువ లేని జ్ఞాపకంగా నిలిచిపోయాయని అమితాబ్ బచ్చన్ పేర్కొన్నారు.

# ఐస్ బ్లూ డ్రెస్ లో మృణాల్ కొత్త లుక్.. ఫ్యాషన్ సెన్స్ కి కేరాఫ్ అడ్రస్!



హను రాఘవ పూడి దర్శకత్వంలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నేరుగా తెలుగులో చేసిన చిత్రం సీతరామం. ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాగూర్. సీతా మహాలక్ష్మి పాత్రలో చీరకట్టులో సాంప్రదాయంగా కనిపించి తన అద్భుతమైన నటనతో అందరిని మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా సీత పాత్రలో మృణాల్ ఒదిగిపోయింది. ఈమె నటనకు అభిమానులు మంత్రముగ్ధులు కాగా విమర్శకులు ప్రశంసలు కురిపించారు. ముఖ్యంగా ఈ సినిమా అప్పట్లో కలెక్షన్ వర్షం కురిపించి.. దుల్కర్ కు హీరోగా తెలుగులో ఒక స్థానాన్ని కల్పించింది. హీరోయిన్గా తెలుగు ప్రేక్షకుల హృదయాలను సొంతం చేసుకున్న మృణాల్.. ఈ సినిమా తర్వాత శౌర్యువ్ (తొలి పరిచయం) దర్శకత్వంలో నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో జ్యోత్స్న పాత్రతో మరోసారి అభిమానుల హృదయాలను దోచుకుంది. ఈ సినిమా తర్వాత ఈమె చేసిన ది ఫ్యామిలీ స్టార్ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. ఇక ఈ సినిమా డిజాస్టర్ కావడంతో కొంతకాలం టాలీవుడ్ కి దూరమైన ఈమెకు తెలుగులో అవకాశాలు లభించడం కష్టమే అనే కామెంట్లు వినిపిస్తున్న సమయంలో సడన్గా అడివి శేష్ డెకాయిట్ మూవీ నుండి శృతిహాసన్ తప్పుకోవడంతో ఆ స్థానం ఈమెకు లభించింది.అలా వచ్చిన అవకాశాన్ని ఒడిసి పట్టుకున్న ఈమె.. ఈ సినిమాలో సరస్వతి, జూలియట్ పాత్రలతో మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా ఈ సినిమాలో జూలియట్ పాత్రకు మంచి మార్కులే పడ్డాయి. ఇక ఇటు బాలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. అందులో భాగంగానే వరుణ్ ధావన్, పూజా హెగ్డే లతో కలిసి హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటించింది. జూన్ 5వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అటు ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరవుతూ సందడి చేస్తున్న మృణాల్ లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా ఐస్ బ్లూ కలర్ వెస్ట్రన్ వేర్ ధరించి ఆకట్టుకుంది. డిజైనర్ లేబుల్ నేహా న్హాటా అఫీషియల్ వారి ఐస్ బ్లూ కేఫ్ సెట్ ధరించింది. ఇక ఈ డ్రెస్ విషయానికి వస్తే చేతితో ఎంబ్రాయిడరీ చేసిన స్లీవ్ లెస్ లేత నీలిరంగు జాకెట్ ధరించింది. ఇక దీనిపై క్లిష్టమైన పూలతో సాంప్రదాయంగా చేతితో డిజైన్ చేశారు. ఇక దీనికి కాంబినేషన్లో వదులుగా ఉండే హై వేస్టెడ్ ఆర్గాన్జ ట్రేప్ ఫాంట్ ధరించింది. ఇక దీనికి పైన స్లీవ్ లెస్ ఫుల్ లెంత్ కలిగిన కోట్ ధరించి తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసుకుంది. మొత్తానికి అయితే మృణాల్ లేటెస్ట్ ట్రెండీ అవుట్ ఫిట్ ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంటుంది.డైరెక్టర్ కన్నీళ్లపై డిస్ట్రిబ్యూటర్ ఫైర్ మృణాల్ ఠాకూర్ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తెలుగులో చిరంజీవి హీరోగా సోషియో ఫాంటసీ డ్రామాగా వస్తున్న విశ్వంభర సినిమాలో నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా విడుదల తేదీపై ఎటువంటి అధికారిక ప్రకటన లేకపోవడం గమనార్హం. అలాగే మరో హిందీ చిత్రంలో ఈమె నటిస్తోంది. ఇలా వరుస చిత్రాలతో బిజీగా మారింది ఈ ముద్దుగుమ్మ.

# ట్రెండీ అవుట్‌ఫిట్‌లో జియా.. గ్లామర్ ఓవర్ లోడెడ్!



తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ జియా శంకర్. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన గ్లామరస్ ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. షుగర్ అండ్ స్పైస్ అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్, షేర్ చేసిన ట్రెండీ లుక్ ఇప్పుడు కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తూ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం..

**అదిరిపోయిన జియా శంకర్ లేటెస్ట్ లుక్:**

జియా శంకర్ తన తాజా ఫోటోషూట్ కోసం ఎంచుకున్న కలర్ ఫుల్ కాంబినేషన్ అదిరిపోయింది. ఆమె త్రీ-పీస్ కో-ఆర్డ్ సెట్ ధరించి ఎంతో స్టైలిష్‌గా, హాట్‌గా కనిపిస్తోంది. ఇక లైట్ ఎల్లో కలర్ క్రాప్ టాప్, దానికి కాంబినేషన్‌గా ఆలివ్ గ్రీన్ కలర్ హై-వైస్టెడ్ మినీ ర్యాప్ స్కర్ట్ వేసుకుంది. దీనిపై సాఫ్ట్ పింక్ కలర్ లాంగ్ స్లీవ్ కార్డిగాన్ ధరించి, తన గ్లామర్‌తో అందరినీ కట్టిపడేస్తోంది. ఇక ఈ వెస్ట్రన్ లుక్‌లో జియా చార్మింగ్ అండ్ కాన్ఫిడెంట్ లుక్స్ నెటిజన్లకు నిద్ర లేకుండా చేస్తున్నాయి.

**తెలుగు సినిమాతోనే కెరీర్ స్టార్ట్ చేసింది:**

చాలా మందికి తెలియని విషయం ఏంటంటే.. జియా శంకర్ తన నటన ప్రయాణాన్ని మన టాలీవుడ్ నుంచే మొదలుపెట్టింది. 2013లో వచ్చిన 'ఎంత అందంగా ఉన్నావే' అనే తెలుగు సినిమాతో ఆమె వెండి తెరకు పరిచయమైంది. ఆ తర్వాత 2018లో వచ్చిన 'హైదరాబాద్ లవ్ స్టోరీ' అనే రొమాంటిక్ కామెడీ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఆ తర్వాత హిందీ టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టి 'మేరి హానికారక్ బీవి', 'కాటేలాల్ అండ్ సన్స్' వంటి సీరియల్స్‌తో దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది.



**బిగ్ బాస్ మరియు మరాఠీ బ్లాక్‌బస్టర్:**

ఇక కేవలం నటిగానే కాకుండా రియాలిటీ షోస్ ద్వారా కూడా జియా బాగా పాపులర్ అయింది. హిందీ 'బిగ్ బాస్ ౹ు' లో కంటెస్టెంట్‌గా పాల్గొని తన బోల్డ్ అండ్ క్యూట్ ఆటతీరుతో మిలియన్ల కొద్దీ అభిమానులను సంపాదించుకుంది. ఇక 2022లో రితేష్ దేశ్‌ముఖ్, జెనీలియా జంటగా నటించిన మరాఠీ బ్లాక్‌బస్టర్ మూవీ 'వేద్' సినిమాతో మరాఠీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాలో ఆమె చేసిన నటనకు విమర్శకుల నుండి సైతం ప్రశంసలు దక్కాయి.

**కోలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ.. రీసెంట్ హిట్:**

ప్రస్తుతం జియా శంకర్ కెరీర్ కొత్త పుంతలు తొక్కుతోంది. తమిళ్ ఇండస్ట్రీలో హీరోయిన్‌గా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో, ఆమె లీడ్ రోల్ చేసిన 'కాదల్ రీసెట్ రిపీట్' సినిమా ఆమెకు పెద్ద ప్లస్ అయింది. ఇక మదుంకేశ్, అర్జున్ అశోకన్ హీరోలుగా నటించిన ఈ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా మూవీ.. ఈ ఏడాది మార్చిలోనే రిలీజ్ అయి థియేటర్లలో ప్రేక్షకులను బాగా అలరించింది. ఇక ఈ సినిమా సక్సెస్‌తో తమిళ్‌లో కూడా జియాకు క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. భాష ఏదైనా సరే.. తనదైన నటనతో, చార్మింగ్‌తో ప్రేక్షకుల మనసులు గెలవడం జియా శంకర్‌కు వెన్నతో పెట్టిన విద్య. అటు సినిమాల్లో నటిస్తూనే, ఇటు సోషల్ మీడియాలో ఇలాంటి ట్రెండీ అండ్ గ్లామరస్ ఫోటోషూట్స్‌తో ఫ్యాన్స్ గుండెల్లో స్పెషల్ ప్లేస్ సంపాదించుకుంటోంది. ఇక రాబోయే రోజుల్లో ఈ ముద్దుగుమ్మ మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో తెలుగు, తమిళ్ ప్రేక్షకులను అలరించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815